ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐఎఫ్ఎస్- డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్ (ఎస్.ఎఫ్.ఎస్ : 2003), ప్రత్యేక కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ - తేది. 26.01.2019 నుండి తేది. 04.02.2019 వరకు 2019-20 కి సంబంధించిన సెలవు ప్రయాణ రాయితీ (ఎచటికైనా భారతదేశం లో) పై పోర్ట్ బ్లెయిర్, అండమాన్స్ వెళ్ళుటకు అనుమతి – ఉత్తర్వులు - జారిచేయడమైనది.

సాధారణ పరిపాలన (ఎస్.సి –సి) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య.2698 తేది:27.12.2018

క్రింది దానిని చదవండి:

డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్, ప్రత్యేక కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ వారి లేఖ తేది: 10.12.2018.

>><<

డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్ (ఎస్.ఎఫ్.ఎస్: 2003), ప్రత్యేక కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ వారికి 2019--20 కాలపరిమితి కి గాను సెలవు ప్రయాణ రాయితీ (భారతదేశంలో ఎచటికైనా) పై వారి భార్య శ్రీమతి విజయలక్ష్మి తో కలిసి తేది. 26.01.2019 నుండి 04.02.2019 వరకు పోర్ట్ బ్లెయిర్ , అండమాన్స్ వెళ్ళుటకు గాను అనుమతించడమైనది. సదరు అధికారి తన భార్య ప్రభుత్వ ఉద్యోగి కాదని ధ్రువపరిచారు.

2. సదరు అధికారికి తెలియచేయునది ఏమనగా , ప్రస్తుత నిబంధనల ప్రకారము, ఓ.ఎం.సంఖ్య.31011/8/17-ఇఎస్ టి టి-ఎ-IV, తేది:18.01.2018 అనుసరించి, సదరు అధికారి మరియు వారి కుటుంబ సభ్యులు విమాన ప్రయాణము అతి తక్కువ పొదుపు చార్జీ పై లేక తరగతి రైలు మొదటి లేక పర్యాటక శాఖ రాష్ట్ర / ప్రభుత్వరంగ సంస్థ / రవాణా సంస్థల ఇతర ప్రభుత్వ , స్థానిక సంస్థలచే నడపబడుతున్నవాహనములు ఉపయోగించు కొనవచ్చును. భారత ప్రభుత్వము జారీచేసినఓ.ఎం.సంఖ్య.31011/34/86-ఇఎస్ టి టి-ఎ-IV, తేది:05.02.1987 నందు ప్రైవేట్ బస్సులు, టాక్సీల నందు ప్రయాణించు సౌలభ్యమును ఉపసంహరించినందున సదరు అధికారి ప్రైవేట్ బస్సులు, టాక్సీల యందు ప్రయాణించినచో ఆ బిల్లులు ప్రభుత్వముచే చెల్లించబడవు .

3. సదరు అధికారి మరియు వారి కుటుంబ సభ్యులు విజయవాడ నుండి పోర్ట్ బ్లెయిర్ ,అండమాన్స్ వెళ్ళుటకు మరియు తిరుగు ప్రయాణము నందు ఏ మార్గమున ప్రయాణించినను మరియు ఎచట బస చేసినను ప్రభుత్వమువారు యిచ్చు సహాయము సదరు ప్రాంతముల మధ్యనేరుగా దగ్గరి మార్గము ద్వారా ప్రయాణించుటకు అగు మొత్తమునకు మాత్రమే పరిమితము చేయబడును.

4. అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్ వారికి తేది. 26.01.2019 నుండి 04.02.2019 వరకు ఆర్జిత సెలవును మంజూరు చేయడమైనది మరియు తేది. 26.01.2019 & తేది. 27.01.2019 నాటి సాధారణ సెలవులు వినియోగించుకొనుటకు అనుమతించడమైనది.

5. డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్ వారి సెలవు కాలము లో ప్రత్యేక కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ పదవికి ఇంచార్జ్ ఏర్పాట్లు చేసుకోవలసినదిగా కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ మరియు ప్రభుత్వ కార్యదర్శి, జలవనరుల శాఖ వారిని కోరడమైనది.

6. ఎఫ్.ఆర్.26 (బి) (ii) ప్రకారం, డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్ ను ప్రస్తుత పే నందు కొనసాగిస్తూ అతను సెలవులో వెళుతున్నాడని ధృవీకరించబడింది.

(త్రిప్పి చూడుము)

7. సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్ వారిని ప్రత్యేక కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ గా తిరిగి నియమించడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

అనిల్ చంద్ర పునేఠ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

క్రింది వారికి:

డా. పి.సుబ్బరాఘువయ్య, ఐఎఫ్ఎస్

ప్రత్యేక కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ

కమీషనర్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ మరియు

ప్రభుత్వ కార్యదర్శి, జలవనరుల శాఖ

చెలింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, విజయవాడ

ప్రధాన ముఖ్య అటవీసంరక్షకులు,(అటవీదళాధిపతి) గుంటూరు

కార్యదర్శి, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ ,

ఇందిరా పర్యావరణ్ భవన్, జోర్ బాగ్ రోడ్, న్యూఢిల్లీ

ముఖ్యమంత్రి గారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి.

పర్యావరణ, అటవీ, విజ్ఞాన మరియు సాంకేతిక శాఖామాత్యుల గారి వ్యక్తిగత కార్యదర్శి.

పర్యావరణ, అటవీ, విజ్ఞాన మరియు సాంకేతిక శాఖ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి/ ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) గారి వ్యక్తిగత కార్యదర్శి

ప్రభుత్వ అదనపుకార్యదర్శి గారి వ్యక్తిగత సహాయకులు

సాధారణ పరిపాలన (ఎస్.సి-ఎ/డి/ఇ/ శిక్షణ) శాఖ

// ఉత్తర్వులమేరకు జారిచేయడమైనది //

విభాగాధికారి (ఎస్.సి)